స్కీం వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి



సీఐటీయూ నూతన కమిటీ సభ్యులు

కురిచేడు: సీఐటీయూ కురిచేడు మండల నాలుగో మహాసభ గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఊట్ల నాగేంద్రం అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తాండవ రంగారావు మాట్లాడుతూ 130 సంవత్సరాల క్రితం పోరాడి అమలు చేసుకుంటున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటలుగా చేసేందుకు మోదీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. ఒక వైపు నిరుద్యోగం పెరిగి కొనుగోలు శక్తి లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే నిరుద్యోగాన్ని మరింత పెంచేందుకు మోదీ చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. మహాసభలో సీఐటీయూ మండల కార్యదర్శి మాదా నాగమల్లేశ్వరి నివేదికను ప్రవేశ పెట్టారు. మహాసభ ప్రారంభానికి ముందు ఎస్కే ఫాతిమా సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండల కన్వీనర్‌గా మాదా నాగమల్లేశ్వరి, కమిటీ సభ్యులుగా కే.అశోక్‌కుమార్, నాగేంద్రం, ఎస్.విజయరాణి, ఎస్కే ఫాతిమా, కోటేశ్వరి, ఎం.నాగేశ్వరరావు, ఎల్.జార్జ్, పి.నాగమల్లేశ్వరి, ఎస్కే ముంతాజ్ బేగం, పి.యోగేశ్వరి, కొండమ్మ, జె.పార్వతి, ఎస్కే హబీమూన్‌లతో మండల కన్వీనింగ్ కమిటీ ఏర్పడింది. మండల గౌరవ అధ్యక్షుడిగా సందు వెంకటేశ్వరరావును ఎన్నుకున్నారు.

నేడు జాతీయ పతాకావిష్కరణ

యర్రగొండపాలెం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి గురువారం తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి


వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

దర్శి: సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్‌బాబు కోరారు. రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లు గురువారం స్థానిక గుజ్జుల సరళాదేవి భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ 100 ఏళ్ల కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో అనేక ప్రజా పోరాటాలు, ఎన్నో విజయాలు సాధించిన పార్టీ.. సీపీఐ అని కొనియాడారు. వంద సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఒంగోలు వేదికగా రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని, ఆగస్టు 23వ తేదీన ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. 24, 25వ తేదీల్లో ప్రతినిధుల సభ జరుగుతుందని వివరించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కరుణానిధి, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. హనుమంతురావు, దర్శి పట్టణ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు కల్లూరు పెద్ద ఆంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు వి.శ్రీను, భిక్షాలు, బిజ్జాల శ్రీను, బుచ్చయ్య, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

బూచేపల్లి సుబ్బారెడ్డి సేవలు మరువలేనివి


వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు


దర్శి: కేక్ కట్ చేస్తున్న నాయకులు

తాళ్లూరు: దివంగత మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి సేవలు మరువలేనివని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం బూచేపల్లి సుబ్బారెడ్డి జయంతి సందర్భంగా గుంటి గంగ దేవస్థానం వద్ద ఉన్న తేజ వయో వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆయన పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. తొలుత మండల నాయకులతో కలిసి కేక్ కట్టింగ్ చేసి స్వీట్లు పంచారు. మాజీ ఎంపీపీ గోళ్ల పాటి మోషే, మండల రైతు విభాగం అధ్యక్షుడు గువ్వల శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు యోహాన్, సర్పంచ్ సుబ్బారావు, మాజీ జెడ్పీటీసీ ఎల్.వెంకటేశ్వర్లురెడ్డి, మండల నాయకులు వి.రమణారెడ్డి, జి.వెంకటేశ్వరరెడ్డి (గోల్డ్), కేఎస్ శ్రీనివాసరావు, పి.దేవదానం, గోపాల్‌రెడ్డి, జి.యోగిరెడ్డి, ఎస్.అనీల్‌రెడ్డి, అర్జున్‌రెడ్డి, ఎస్.కొండారెడ్డి పాల్గొన్నారు.

దర్శి: దివంగత ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి జయంతి వేడుకలు స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్టూడెంట్ వింగ్ రాష్ట్ర విద్యార్థి విభాగం జోనల్ ప్రెసిడెంట్ దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్‌లు కేక్ కటింగ్ చేసి అందరికీ పంచి పెట్టారు. విద్యార్థి విభాగం నాయకులు బాబీ, అఫ్రిది, బాజీ, షాకీర్, సాయి, ఫిలిఫ్, ఇస్మాయిల్ ప్రసాద్ పాల్గొనారు.

నిందితుడిని అరెస్టు చేయాలి


డీఎస్పీతో మాట్లాడుతున్న ముస్లిం పెద్దలు

యర్రగొండపాలెం: త్రిపురాంతకం మండలం దూపాడు జామియా మసీదు తాళాలు పగులకొట్టి నమాజు చేసుకునే జానిమాస్‌లు తగులపెట్టిన నిందితుడిని వెంటనే పట్టుకొని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జమాయితుల్ ఉలమ నియోజకవర్గ అధ్యక్షుడు మౌలానా షేక్ హిదాయతుల్లా డిమాండ్ చేశారు. సంఘటన తెలిసిన వెంటనే ఆయన గురువారం దూపాడు మసీదు వద్దకు వచ్చి విచారించారు. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు అక్కడికి వచ్చిన దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణతో ఆయన మాట్లాడారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో గతంలో మతపరమైన సంఘటనలు చోటు చేసుకోలేదని, అందరం కలిసి శాంతియుతంగా జీవనం గడుపుతున్నామని, ఇటువంటి చర్యలతో అశాంతిని నెలకొల్పేందుకు పాల్పడుతున్నారని, అటువంటి వారిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డీఎస్పీని కోరారు. ఆయన వెంట వివిధ మసీదులకు చెందిన మౌలానాలు, ఇమాంలు, ముస్లిం సంఘ నాయకులు ఉన్నారు.

బయ్యవరానికి గుర్తింపు బోర్డు


బోర్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు, సంస్థ ప్రతినిధులు

కురిచేడు: మండలంలోని బయ్యవరంలో గ్రామం ఏర్పడినప్పటి నుంచి గ్రామ సూచిక బోర్డు లేదని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో ఆర్డినేటర్ జి.నాగమణి అన్నారు. ఈ విషయం గురించి మండల రెవెన్యూ అధికారులతో మాట్లాడి బోర్డు ఏర్పాటు చేసేందుకు విశేష కృషి చేసిన నాగమణికి గ్రామస్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గురువారం స్థానిక మండల రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు సహకారంతో గ్రామం పేరుతో బోర్డు ఏర్పాటు చేయించారు.

365 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ


జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధికారులు

కురిచేడు: మండల కేంద్రంలో గురువారం 365 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ గురుకుల పాఠశాల నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనేక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు బస్టాండ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి జాతీయ పతాక విశిష్టతను వివరించారు. మండల అధికారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.